అధ్యాయం – 4

# ఆర్థిక ప్రణాళిక

ఆర్థిక ఉత్పతుల రకాలు: 1) సాంప్రదాయ బద్ధమైన ఉత్పత్తులు, 2) జీవిత బీమా వంటి కంటిజెన్సీ ఉత్పత్తులు, 3) సంపదను కూడా బెట్టే ఉత్పతులు.

వ్యక్తి యొక్క జీవిత చక్రంలో ఏడు దశలు: 1) విద్యార్థిగా, 2) సంపాదనా పరుడిగా, 3) భాగస్వామిగా 4) తల్లితండ్రులుగా 5) సౌకర్య ప్రదాతగా, 6) విశ్రాంత దశకు ముందు 7) పదవి విరమణ.

ఒక వ్యక్తి యొక్క ఆర్థిక ప్రణాళికను ప్రభావితం చేసే కారకాలు: 1) పొదుపు అవసరం, 2) బీమా, 3) పెట్టుబడి.

ఆర్థిక ప్రణాళిక ఎప్పుడు ప్రారంభించాలని అనే దానికి ఖచ్చితమైన సమయం ఏది లేదు.

ఆర్థిక ప్రణాళిక సలహా సేవలు: 1) నగదు ప్రణాళిక, 2) పెట్టుబడి ప్రణాళిక, 3) బీమా ప్రణాళిక, 4) పదవీ విరమణ ప్రణాళిక, 5) ఎస్టేట్ ప్రణాళిక, 6) పన్ను ప్రణాళిక.

01. ముందుగా ఊహించని సంఘటనలకు భద్రత కావాలంటే, మీరు ఈ క్రింది వాటిలో ఏం తీసుకుందామని చూస్తారు ?
- A) బీమా
- B) బ్యాంకు డిపాజిట్
- C) షేర్లు
- D) డిబెంచర్లు — A

02. ఆర్థిక ప్రణాళిక మొదలు పెట్టడానికి సరైన సమయం ?
- A) పదవీ విరమణ తరువాత
- B) మొదటి జీతం అందుకున్నప్పటి నుండి
- C) వివాహమైన తరువాత
- D) బాగా డబ్బు సంపాదించిన తరువాత — B

03. ఈ క్రింది వాటిలో పన్ను ప్రణాళిక లక్ష్యం కానిదేది ?
- A) వీలైనంత ఎక్కువ పన్ను (tax) ప్రయోజనం
- B) తెలివైన పెట్టుబడుల ఫలితంగా తగ్గే పన్ను భారం
- C) పన్ను ఎగవేత
- D) టాక్స్ బ్రేకింగ్ వల్ల కలిగే మొత్తం ప్రయోజనం — C

04. ఒక దూకుడు స్వభావం గల రిస్క్ ప్రొఫైల్ ఉన్న వ్యక్తి సంపద __________ పెట్టుబడి శైలిని అనుకరించే అవకాశం ఉంది.
- A) ఏకీకరణ / సమీకరించడం (consolidation)
- B) బహుమతి ఇవ్వడం
- C) కూడబెట్టడం (accumulation)
- D) ఖర్చు పెట్టడం — C

05. ఈ క్రింది వాటిలో సంపద కూడబెట్టే ఉత్పత్తి ఏది ?
- A) బ్యాంక్ రుణాలు
- B) షేర్లు
- C) టర్మ్ బీమా పాలసీ
- D) సేవింగ్స్ బ్యాంక్ ఖాతా — B

06. సేవింగ్స్ అనునది రెండు నిర్ణయాల మిశ్రమ ఫలితంగా పరిగణిస్తే, ఈ క్రింది జాబితా నుండి సరియైన దానిని ఎంచుకోండి.
- A) రిస్కు నిలుపుదల మరియు తగ్గిన వినియోగం
- B) బహుమతి ఇవ్వడం, అలాగే కూడబెట్టడం
- C) వ్యయము మరియు కూడబెట్టడం
- D) వినియోగమును వాయిదా వేయడము మరియు ద్రవ్యత్వము (లిక్విడిటీ)కి దూరం కావడం — D

07. జీవితంలోని ఏ దశలో ఒక వ్యక్తి గతంలో తను చేసిన సేవింగ్స్ ని చూసి మెచ్చుకుంటాడు ?
- A) పదవీ విరమణ తరువాత
- B) సంపాదనపరుడిగా ఉన్నప్పుడు
- C) అభ్యసకుడిగా ఉన్నపుడు
- D) అప్పుడే వివాహమైనపుడు A

08. దీర్ఘ కాల పెట్టుబడికి మరియు రిటర్న్సు లకు మధ్యన గల సంబంధం ఏమిటి ?
- A) ఆ రెండింటికీ సంబంధమే లేదు
- B) దీర్ఘ కాల పెట్టుబడి ఎక్కువైతే రిటర్న్స్ కూడా ఎక్కువగా ఉంటాయి
- C) దీర్ఘ కాల పెట్టుబడి ఎక్కువైతే రిటర్న్స్ తక్కువగా ఉంటాయి
- D) దీర్ఘ కాల పెట్టుబడి ఎక్కువైతే రిటర్న్స్ మీద పన్ను ఎక్కువగా ఉంటుంది B

09. ఈ క్రింది వాటిలో లావాదేవి ఉత్పత్తుల (transactional products) వర్గీకరణ లోకి వచ్చేదేది ?
- A) బ్యాంకు డిపాజిట్లు
- B) జీవిత బీమా
- C) షేర్లు
- D) బాండ్లు A

10. ఈ క్రింది వాటిలో కంటిన్ జెన్సీ (contingency products ఆకస్మిక లేదా జరుగవలసిన) ఉత్పత్తుల వర్గీకరణ లోకి వచ్చేదేది ?
- A) బ్యాంకు డిపాజిట్లు
- B) జీవిత బీమా
- C) షేర్లు
- D) బాండ్లు B

11. ఈ క్రింది వాటిలో సంపద పోగుచేసే (wealth accumulation) ఉత్పత్తుల వర్గీకరణ లోకి వచ్చేదేది ?
- A) బ్యాంకు డిపాజిట్లు
- B) జీవిత బీమా
- C) సాధారణ బీమా
- D) షేర్లు D

12. కాలం గడుస్తున్న కొద్దీ ఆర్థిక వ్యవస్థ లో వస్తువులు మరియు సేవల ధరలు సాధారణ స్థాయి కంటే పెరగడమంటే __________ .
- A) ప్రతి ద్రవ్యోల్బణం (deflation)
- B) ద్రవ్యోల్బణం (inflation)
- C) ద్రవ్యోల్బణం స్థిరంగా ఉండడం (stagflation)
- D) అధిక ద్రవ్యోల్బణం (hyperinflation) B

13. ఈ క్రింది వాటిలో ఏది ఆదాయమును పెంచుకోవడానికి విచాక్షణ పూర్వకమైన (తెలివైన) వ్యూహం కాదు.
- A) ఋణ పునర్నిర్మాణం (debt restructuring)
- B) ఋణ బదిలీ (Loan transfer)
- C) పెట్టుబడి పునర్నిర్మాణం (Investment restructuring)
- D) బీమా కొనుగోలు (Insurance purchase) D